ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.09.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కొత్తగా ప్రవేశపెట్టిన GST శ్లాబులు వ్యవసాయ రంగంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.
2. జీఎస్టీ ప్రయోజనాలు ప్రజలకు అందేలా స్వయంగా పర్యవేక్షించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.
3. భారత్-గయానాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాలు సంసిద్ధత వ్యక్తం చేశాయి.
4. నిన్న సాయంత్రం బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన ఆసియా కప్ హాకీ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల హాకీ జట్టు చివరి సూపర్ 4 మ్యాచ్‌లో చైనాను 7-0 తేడాతో ఓడించి ఫైనల్ కు చేరింది.

-----------------

**SHIVRAJ - GST FARMERS**

కొత్తగా ప్రవేశపెట్టిన GST శ్లాబులు వ్యవసాయ రంగంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. భోపాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి.. ఈ మార్పులు ముఖ్యంగా చిన్న, మధ్య తరహా రైతులకు ప్రయోజనం చేకూరుస్తాయని అన్నారు. వ్యవసాయ పరికరాలపై GST రేట్ల తగ్గింపు వ్యవసాయ ఖర్చును తగ్గిస్తుందని, తద్వారా రైతుల లాభాలు పెరుగుతాయని అన్నారు. జీవ రసాయనిక ఎరువులు, సూక్ష్మ పోషకాలపై GST తగ్గిందని, ఇది రైతులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా రసాయన ఎరువుల నుండి జీవ రసాయన ఎరువుల

వైపు మళ్లడానికి ప్రోత్సహిస్తుందని చౌహాన్ చెప్పారు. పాడి రంగంలో, పాలు, వెన్నపై GST తొలగింపు వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా రైతులు, పశువుల పెంపకందారులు పాల ఉత్పత్తిదారులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని NDA ప్రభుత్వం ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో చేసిన కృషిని మంత్రి ప్రశంసించారు. ఇందుకు గాను ఆయన ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, రోటవేటర్లు వంటి వ్యవసాయ పరికరాలపై GSTని 5 శాతానికి తగ్గించడం రైతులకు ప్రయోజనకరమవుతుందని చెప్పారు. వ్యవసాయానికి సంబంధించి ఇతర రంగాలైన పశుసంవర్ధకం, తేనెటీగల పెంపకం, చేపల పెంపకం, వ్యవసాయ-అటవీ పెంపకం, కోళ్ల పెంపకం వంటివి GST మినహాయింపుల వల్ల ఎంతో ప్రయోజనం పొందుతాయని చౌహాన్ చెప్పారు.

**SB SHIVRAJ SINGH CHOUHAN**

**NSD**

-------------------------

**REV. NIRMALA - GST**

జీఎస్టీ ప్రయోజనాలు ప్రజలకు అందే విధానాన్ని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రజలు జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తున్నారని ఆర్థిక మంత్రి అన్నారు. అనేక మంది పారిశ్రామికవేత్తలు జీఎస్టీ ప్రయోజనాలను అందిస్తామని ఇప్పటికే ప్రతిజ్ఞ చేశారని మంత్రి చెప్పారు. జీఎస్టీ సంస్కరణలకు సుదీర్ఘ కృషి అవసరమని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**JITENDRA SINGH - CAMPUS TANK**

దేశంలో యువతకు సాధికారత కల్పించేందుకు కేంద్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ న్యూఢిల్లీలో క్యాంపస్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ చర్య వల్ల దేశంలోని భవిష్యత్

వ్యవస్థాపకులకు తమ సొంత అంకుర పరిశ్రమలను స్థాపించి కొత్త ఆవిష్కరణలు చేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... దేశ వ్యాప్తంగా 5 మిలియన్ డాలర్లతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం యువ ఆవిష్కర్తలకు తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించి నిధులను పొందడానికి వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని గ్లోబల్ స్టార్టప్ హబ్ గా మార్చడంలో యువత పాత్రను గురించి ప్రస్తావిస్తూ వికసిత్ భారత్ సాధనలో వారి పాత్రను కొనియాడారు.

**SB JITHENDRA SINGH**

**NSD**

------------------------

**REV. PM-GUYANA PREZ**

గయానా అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ – ఆ దేశ సార్వత్రిక ఎన్నికలలో అఖండ విజయం సాధించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు అభినందనలు తెలిపారు. భారత్-గయానా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తాను ఎదురుచూస్తున్నానని సామాజిక మాధ్యమ పోస్ట్ లో ప్రధానమంత్రి పేర్కొన్నారు. మోదీ సందేశానికి స్పందిస్తూ ఇర్ఫాన్ అలీ... రెండు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న బలమైన స్నేహపూర్వక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తాను ఎంతో ఆసక్తిని కలిగి ఉన్నానని చెప్పారు. భారత్, గయానా మధ్య దౌత్య సంబంధాలు 1965 నుండి కొనసాగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. 1966 మే 26న గయానాకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1968న దీనిని పూర్తి స్థాయి భారత హైకమిషన్‌గా అప్‌గ్రేడ్ చేశారు.

**NSD**

------------------------

**Ashwini Vaishnaw**

మధ్యతరగతి కుటుంబాలకు నూతన తరం జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రధానమంత్రి విలువైన బహుమతిని అందించారని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దీని వల్ల స్థూల దేశీయోత్పత్తికి 20 లక్షల కోట్ల రూపాయలు సమకూరుతుందని, దీని ద్వారా దేశ ఆర్థిక పరిస్థితి మరింత మెరుగవుతుందని న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మంత్రి తెలిపారు. 2014కి ముందు మధ్య తరగతి కుటుంబాలపై అధిక పన్నుల భారం ఉండేదని ప్రస్తుతం జీఎస్టీ సంస్కరణల ద్వారా ఈ పన్నుల వ్యవస్థ సరళీకృతం చేయబడిందని మంత్రి తెలిపారు.

**SB ASHWINI VAISHNAV**

**NSD**

---------------------------

## ASIA CUP HOCKEY

నిన్న సాయంత్రం బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన  ఆసియా కప్ హాకీ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల హాకీ జట్టు చివరి సూపర్ 4 మ్యాచ్‌లో చైనాను 7-0 తేడాతో ఓడించి ఫైనల్ లోకి ప్రవేశించింది. ఈ విజయంతో భారత్ ఫైనల్‌కు అర్హత సాధించి, సూపర్ 4లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఈరోజు సాయంత్రం ఏడున్నర గంటలకు జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత్, కొరియాతో టైటిల్ పోరులో తలపడుతుంది. నిన్న జరిగిన మరో కీలకమైన సూపర్ 4 దశ మ్యాచ్‌లో, కొరియా జట్టు మలేషియా జట్టుపై 4-3 తేడాతో విజయం సాధించింది.

**NSD**

-------------------------

## PM MACRON

ఉక్రెయిన్‌లో వివాదాన్ని త్వరగా ముగించే ప్రయత్నాలతో సహా ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో అభిప్రాయాలను పంచుకున్నారు. వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి శాంతి, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ పునరుద్ఘాటించారు. ఇరువురు నాయకులు వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారంలో

పురోగతిని సమీక్షించారు. ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించడంలో భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని మోదీ ఒక సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో భారత్ నిర్వహించే AI ఇంపాక్ట్ సదస్సుకు హాజరయ్యేందుకు అంగీకరించినందుకు అధ్యక్షుడు మాక్రాన్‌కు ప్రధాన మంత్రి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ప్రధాన మంత్రి మోదీ యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌తో కూడా సంభాషణ జరిపారు.

**NSD**

-------------------------

**IMD WEATHER**

గుజరాత్, రాజస్థాన్ లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు, గుజరాత్ లోని కొన్ని ప్రాంతాలలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈశాన్య ప్రాంతంలో రాబోయే ఆరు రోజులు అనేక చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

-------------------------

**SHUKLA MP-I 07.09.2025**

**REV. PM-GUYANA PREZ**

Prime Minister Narendra Modi has congratulated Guyanese President Irfaan Ali on his resounding victory in both the General and Regional elections.

In a social media post, the Prime Minister stated that he looks forward to further strengthening the India-Guyana partnership, which is anchored in strong historical and people-to-people ties.

Responding to his message, Guyana President Ali has expressed his

eagerness to continue working with Prime Minister Modi, the Government of India, and the people of India to further build the already strong and cordial relations between the two nations.

According to the Ministry of External Affairs, diplomatic relations between India and Guyana have been in place since 1965, when India established a Commission in Georgetown. This was upgraded to a full-fledged High Commission of India in 1968, following Guyana's independence on 26th May 1966.

**CB/BAIG/PIB/IANS/0533**

**GAURAV EP I**
**6.9.25**
**REV. NIRMALA - GST**

Finance Minister Nirmala Sitharaman has said she will personally monitor the passing on of GST benefits to citizens. In an interview with a media channel, the Finance Minister said people from across the country have termed the GST reforms as a welcome move. She urged people to report if the benefits are not being passed on to them. She added that several industry players have already pledged to pass on the benefits. She further stated that the GST reforms required long working hours and **bureaucratic** effort.

**<><>Suparna/2023 hrs**

**SHUKLA MP-II**
**07.09.2025**
**ASIA CUP HOCKEY**

Indian men's hockey team stormed into the final of the Asia Cup Hockey Championship after thrashing China 7-0 in their **last** Super 4s **match** at Rajgir in Bihar yesterday evening. This dominant victory ensures India's qualification for the final, securing the top spot in the Super 4s, while South Korea also advances to the summit clash. The final will be played at 7:30 PM today, where India will take on Korea in the title clash. After remaining undefeated so far, Indian team is a strong contender for the title this year, vying for a fourth Asia Cup title and a second on home soil.

In another crucial Super 4 stage match yesterday, the Korean team

registered a 4-3 victory against a strong Malaysian side. After trailing 3-2 until the third quarter, the Koreans bounced back and exhibited excellent gameplay, overpowering the Malaysian team.

In the classification match for 5th to 8th places, Kazakhstan defeated Chinese Taipei 6-4. For Kazakhstan, which had faced heavy defeats in several of its pool matches, this victory was a welcome relief.

**CB/DHARMENDRA/BAIG/NET/0426**

**SHUKLA MP-I 07.09.2025**

**SHIVRAJ - GST FARMERS**

Union Agriculture and Rural Development Minister Shivraj Singh Chouhan has stated that the newly introduced GST rates and slabs will have a significant impact on the agriculture sector. Speaking at a press conference in Bhopal, the Union Minister explained that the changes will particularly benefit small and medium farmers. The reduction in GST rates on agricultural equipment will lower the cost of farming, thereby increasing farmers' profits, he added.

Mr. Chouhan highlighted that GST on bio-pesticides and micro-nutrients has been reduced, which will not only benefit farmers but also encourage a shift towards bio-fertilizers from chemical fertilizers. In the dairy sector, the removal of GST on milk and cheese will not only benefit consumers but will also provide significant relief to farmers, cattle breeders, and milk producers.

The Minister praised the efforts of the NDA government, under the leadership of Prime Minister Narendra Modi, in improving the lives of the people. He thanked the Prime Minister for these initiatives and emphasized that the reduction of GST to 5 percent on agricultural equipment like tractors, harvesters, and rotavators will be a game-changer for farmers.

Mr. Chouhan also pointed out that other sectors related to agriculture, such as animal husbandry, beekeeping, fish farming, agro-forestry, and poultry farming, will greatly benefit from the GST exemptions. It will further complement the agricultural economy, he added.

The Minister also highlighted the positive impact on rural women, particularly those in self-help groups working in handicrafts, leather goods, and dairy products. These reforms will help many women become financially empowered, including those referred to as Lakhpati Didi, increasing their income and providing fresh momentum to the movement.

Giving an example to explain benefits, the Minister explained that if a

tractor that used to cost 9 lakh rupees now saves farmers 65,000 rupees due to the GST reduction.

Mr. Chouhan stressed that the removal of GST on milk and cheese will boost demand in the dairy sector. It will benefit not only the common man but also dairy farmers and producers, further strengthening the agricultural ecosystem, he added.

**CB/BAIG/PIB/0350**

**GAURAV** **EP I**
**6.9.25**
**PM MACRON**

Prime Minister Narendra Modi today exchanged views on international and regional issues with French President Emmanuel Macron, including efforts for bringing an early end to the conflict in Ukraine. Mr Modi reiterated India's consistent support for peaceful resolution of the conflict and early restoration of peace and stability. In a telephonic conversation, both leaders reviewed and assessed the progress in bilateral cooperation in various areas. In a social media post, Mr Modi said the India-France Strategic Partnership will continue to play a key role in fostering global peace and stability. Prime Minister Modi thanked President Macron for accepting the invitation to the AI Impact Summit being hosted by India in February next year, and looked forward to welcoming him in India. Recently, Prime Minister Modi had also held conversation with European Council President António Costa and European Commission President Ursula von der Leyen. They reaffirmed the shared commitment for an early conclusion of the India-EU FTA and implementation of the IMEEC corridor. They also exchanged views on issues of mutual interest and efforts for bringing an early end to the conflict in Ukraine. They agreed that the Strategic Partnership between India and EU has a key role to play in fostering stability and promoting a rules-based order.

**<><>Suparna/1849 hrs**